ప్రజాశక్తి

గురువారం 9 ఫిబ్రవరి 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్




కృష్ణా

బందరు పోర్టుకు ఫైనాన్స్ కార్పొరేషన్

రుణ పరిమితి పెంపు

రూ.3940.42 కోట్లకు మంత్రివర్గం ఆమోదం **త్వరలో ఉత్తర, దక్షిణ మండలాలుగా బందరు**



In view of the above, the proposal recommends for bifurcation of Machilipatnam Mandal into two Mandals i,e Machilipatnam North Mandal and Machilipatnam South Mandal. The copy of the report of the Revenue Divisional Officer, Bandar along with the sketches differencing (in colours) for North and South are enclosed is herewith.

In this regard in the interest of administrative convenience and for facilating the general public, the creation of new mandal carving out from existing Machilipatnam Mandal is required and hence the proposal may be accepted and necessary orders may be communicated.

28/3/22
Collector, Krishna.

16/3/22

Supdt 16/3/22

Copy to the Revenue Divisional Officer, Bandar for information.
Copy to the Tahsildar, Machilipatnam for information.

ప్రభుత్వానికి గత ఏడాది కృష్ణాజిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదన కాపీ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి


బందరు పోర్టు నిర్మాణానికి రుణ పరిమితిని పవర్‌ఫైనాన్స్ కార్పొరేషన్ పెంచింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అంగీకరించిన మొత్తాన్ని రుణంగా తీసుకోవడానికి బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సంస్థ ద్వారా గతంలో రూ.3,609 కోట్ల మేర రుణం తీసుకోవాలని నిర్ణయించగా, తాజాగా ఆ మొత్తం రూ.3,940.42 కోట్లకు పెరిగింది. అంటే రూ.340.42 కోట్ల మేర రుణ లభ్యత పెరిగింది. బందరు పోర్టు నిర్మాణ వ్యయంలో 70 శాతం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణంగానూ, 30 శాతం ఎపి



బ్రిటీష్ కాలంనాటి బందరు పోర్టు (పాతచిత్రం)

మారిటైం బోర్డు ద్వారా ప్రభుత్వం నిధులు సమకూర్చనున్నట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించింది. తాజాగా ప్రభుత్వ నిధులు 5 శాతం తగ్గనున్నాయి.

బందరు పోర్టు నిర్మాణంలో భాగంగా మొదటి దశలో నాలుగు బెర్తుల నిర్మాణానికి మొత్తం రూ.5,253.89 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. కార్పొరేషన్ రుణంగా ఇచ్చే రూ.3,940.47 కోట్లు పోను ప్రభుత్వం రూ.1313.42 కోట్లు సమకూర్చాల్సి ఉంటుంది. ప్రస్తుతం నిధులు సమకూరడంతో త్వరలోనే పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు మొదలు పెట్టింది. మంగినపూడి, తవిశపూడి, గోపువానిపాలెం, కరగ్రహారం గ్రామాలకు సంబంధించిన తీర ప్రాంత భూములు 1688.84 ఎకరాలకు రెవెన్యూ సర్వే సిబ్బంది హద్దులను నిర్ణయించారు. సర్వే నెంబర్లు కేటాయించారు. రోడ్డు, రైల్వే కనెక్టవిటీ (మిగతా 6లో)



బందరు ఉత్తర, దక్షిణ మండలాల ప్రతిపాదిత మ్యాప్

ఉత్తర మండలంలోని గ్రామాలు

పెదపట్నం, కానూరు, తాళ్లపాలెం, గోకవరం, మంగినపూడి, సిరివెళ్లపాలెం, బుద్దాలపాలెం, తవిశపూడి, కొత్తపూడి, పొట్లపాలెం, గోపువానిపాలెం, అరిసేపల్లి, హుస్సేన్‌పాలెం, కరగ్రహారం, మాచవరం, చిలకలపూడి, మచిలీపట్నం నగర పాలకసంస్థలోని 1 నుంచి 19 డివిజన్లు, 40 నుంచి 50 డివిజన్లు ఒక మండలంగా ఏర్పాటు చేయనున్నారు. వీటికి సరిహద్దులుగా తూర్పున సముద్రం, పశ్చిమాన పెడన, బంటుమిల్లి, ఉత్తరాన కృతివెన్ను ఉంటాయి. మొత్తం 1,39,578 మంది జనాభాతో మచిలీపట్నం ఉత్తర మండలం ఏర్పాటు కానుంది.

దక్షిణ మండలంలోని గ్రామాలు

గారాలదిబ్బ, ఎస్ఎన్ గొల్లపాలెం, గుండుపాలెం, రుద్రవరం, కోన, పోలాటితిప్ప, చిన్నాపురం, భోగిరెడ్డిపల్లి, పెదయాదర, నెలకొర్రు, మచిలీపట్నం నగరపాలక సంస్థలోని 20 నుండి 39 డివిజన్లు ఉంటాయి. మొత్తం 99,384 మంది జనాభాతో దక్షిణ మండలం ఏర్పాటు కానుంది.



మహిళా ఫెస్ట్‌లో వివిధ అంశాల్లో పోటీ పడుతున్న విద్యార్థినులు

మహిళల భాగస్వామ్యంతోనే దేశాభివృద్ధి

- 75 ఏళ్లు గడచినా నేటికీ వివక్ష
- ప్రముఖ రచయిత్రి ఓల్గా
- ఉత్సాహంగా మహిళా ఫెస్ట్
- ప్రత్యేక ఆకర్షణగా 'మనసులో మాటలు

అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఓల్గా అన్నారు. 'తరుణీ తరంగాలు' ఆధ్వర్యంలో బుధవారం మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో 5వ మహిళా ఫెస్ట్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఓల్గా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడచినా నేటికీ మహిళల పట్ల వివక్ష అన్ని రంగాల్లో కనిపిస్తూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ప్రారంభమైన మహిళా ఫెస్ట్‌లో విద్యార్థినులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. జానపద, శాస్త్రీయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రత్యేకంగా నిర్వహించిన 'మనసులో మాట'లో వివిధ కళాశాలల విద్యార్థినులు తమ మనసులోని మాటలను చెబుతూ హావభావాలను ప్రదర్శించారు.

(వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ఉగాదిన 16 వేల సామూహిక గృహ ప్రవేశాలు

వార్త 6లో

ఇళ్లను సిద్ధం చేయాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశం

ధాన్యం సేకరణ, ప్రజాపంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట

కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభోత్సవంలో మంత్రి కారుమూరి **పైలట్ ప్రాజెక్టుగా గోధుమ పిండి పంపిణీ**

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో ధాన్యం సేకరణ, ప్రజాపంపిణీ వ్యవస్థలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పెనమలూరు మండలం కానూరులోని పౌర సరఫరాల భవనంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే తొలి కమాండ్ కంట్రోల్ సెంటర్ మన రాష్ట్రంలో ప్రారంభించామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి పూర్తి సమాచారం ఈసెంటర్ ద్వారా తెలుస్తుందన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి 13 ఉమ్మడి జిల్లాల్లో కార్యకలాపాలు మోనటరింగ్ చేస్తామని (మిగతా 6లో)



రాష్ట్రస్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలిస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

పురుగుమందు తాగి దంపతుల ఆత్మహత్య

ప్రజాశక్తి-వత్సవాయి : పురుగుమందు తాగి దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వేములనర్వ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు సమాచారం మేరకు మధిర మండలం మాటూరు పేటకు చెందిన పూట్ట రాజేశ్వర రావు (34)తో నందిగామ మండలం పల్లెగిరి గ్రామానికి చెందిన పూట్ట శ్రీకళ(30)కు 8 సంవత్సరాల క్రితం వివాహం అయింది. వీరిద్దరూ నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో అత్తగారి ఇంటిదగ్గర 8 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారు. అక్కడ నుండి కూలి పనుల కోసం నందిగామ మండలం అనాసాగరంలో కూలి పనులు చేసుకుంటు జీవిస్తున్నారు. సోమవారం రాత్రి అన్నాసాగరం నుండి వత్సవాయి మండలం వేముల నర్వ గ్రామ సమీపంలో చేరుకొని శుభాబులు తోటలో పురుగు మందు తాగి వీడియో కాల్ ద్వారా బంధువులకి తాము పురుగు మందు తాగామని సమాచారం ఇచ్చారు. బంధువులు నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా లొకేషన్ ద్వారా వేముల నర్వ దగ్గర సుబాబుల్ తోటలో గుర్తించారు. పూట్ట రాజేశ్వరరావు, పుట్ట శ్రీకళ ఇద్దరు మృతి చెందారు. మృతునికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పెద్ద కుమారుడు పదవ తరగతి, రెండవ కుమారుడు ఏడో తరగతి చదువుతున్నారు. నందిగామ ఎస్ఐ పండు దొర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్య చేసుకున్న దంపతులు

వైసిపి రైతు విభాగం అధ్యక్ష పదవికి అబ్బూరి రాజీనామా

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండల వైసిపి రైతు విభాగం అధ్యక్ష పదవికి అబ్బూరి శివ నాగమల్లేశ్వరరావు రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2012 లో పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీ లోకి చేరిన అబ్బూరి మండలం లో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అయితే కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామంలో సచివాలయ కన్వీనర్ గా అబ్బూరిని తొలుత నియమించిన నందిగామ నియోజకవర్గం అధినాయకత్వం తర్వాత జాబితా నుండి తొలగించారు.. దీంతో అధినాయకత్వం తీరుకు నిరసనగా పార్టీ రైతు విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన ప్రమేయం లేకుండానే సచివాలయ కన్వీనర్ గా నియమించారని, తర్వాత మండలం లోని కొంత మంది ప్రజాబలం లేని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి లోపాయికారీగా సహకరించే నాయకులు లాబీయింగ్ చేసి తన పేరు లేకుండా చేశారని ఆరోపించారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి చిరునామాగా, అభివద్ధికి కేంద్ర బిందువుగా ముందుకు సాగుతోందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58 వ డివిజన్ 241 వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు సాగింది. నగర డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, అధికారులతో కలిసి వానపాల వారి వీధిలో ఎంఎల్ఎ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈలు గురునాథం, రామకష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, శర్మ, రాజు, భోగాది మురళి, తోపుల వరలక్ష్మి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసేన పార్టీ మండల కార్యదర్శి బలుగూరి సాగర్ కుటుంబాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ఉమ్మడి కష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ.. సాగర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 వేల రూపాయల చెక్‌న బధవారం అందజేశార. అనంతరం అదే రోడ్డు ప్రమాదానికి గురైన తన్నీరు గోపినాధ్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఉమ్మడి కష్ణా జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

జుజ్జూరులో సంబరాలు



ప్రజాశక్తి-వీరులపాడు : మండల కేంద్రంగా జుజ్జూరున రాష్ట్రప్రభుత్వం ప్రకటించడంతో జుజ్జూరు గ్రామంలో ప్రజలు, అధికార పార్టీ నాయకులు బుధవారం సాయంత్రం సంబరాలు చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపతూ మిఠాయిలు పంచుకొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1987 నుండి మండల కేంద్రంగా కొనసాగిన వీరులపాడు రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో మండల కేంద్రంను వీరులపాడు నుండి జుజ్జూరుకు బదిలీ చేస్తూ ప్రకటన జారీ చేసిందన్నారు. 1987 లో మండల వ్యవస్థ ప్రారంభమైనప్పుడు తొలుత జుజ్జూరు ను ప్రకటిస్తూ నాటి ప్రభుత్వం జీ.ఓ.జారీ చేసింది. అయితే వీరులపాడుకు చెందిన సి.పి.ఐ. నాయకుడు వట్టికొండ నాగేశ్వరావు (జగన్నాధం) ఆద్వర్యంలో అఖిలపక్ష కమిటీ గా ఏర్పడి మండల కేంద్రంను చారిత్రక ప్రాధాన్యత కలిగిన వీరులపాడు లో మండల కేంద్రంను ఏర్పాటు చేయాలని నాటి హెూంమంత్రి వసంత నాగేశ్వరావుపై ఒత్తిడి తేవటమేకాక నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు ను కలిసి పరిస్తితిని అఖిలపక్ష కమిటి వివరించటంతో ఆయన వీరులపాడును మండల కేంద్రంగా ప్రకటిస్తూ తిరిగి జీ.ఓ. జారీచేశారు. నాటి ఉద్యమంలో జగన్నాధంతోపాటు అఖిలపక్షనేతలు అద్దంకి సంగయ్య,వట్టికొండ పార్ధసారధి, కోండ్రు పిచ్చేశ్వరావు, వాసిరెడ్డి పార్ధసారధి, చావా శివాజి మండల కేంద్రసాధనలో క్రియా శీలక పాత్ర పోషించారు. అయితే నాడు వారు కష్టపడి,పోరాడి తెచ్చుకున్న మండల కేంద్రం తరలి పోవటంతో వీరులపాడు ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వై.సి.పి. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి తమ చేజారిపోయిన మండల కేంద్రం ను రప్పించుకొనేందుకు స్థానిక ఎం.ఎల్.ఏ.మొండితోక జగన్మోహనరావు, ఎం.ఎల్.సి .అరుణ్ కుమార్‌ల ద్వారా జజ్జూరుకు వీరులపాడు నుండి మండల కేంద్రం తరలించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఎట్టకేలకు ప్రభుత్వం జజ్జూరుకు మండల కేంద్రాన్ని మారుస్తూ తీర్మానించడంతో జుజ్జూరు పరిసర గ్రామాల ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రామావత్ కోటి, ఉపసర్పంచ్ పసుపులేటి సాయిబాబు, సహకార సంఘం అధ్యక్షులు పూల రాంబాబు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ సహనాధివేగం, మండలంలో పలు గ్రామా వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు సంబరాల్లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అయితే మండల కేంద్రాన్ని జుజ్జూరు గ్రామానికి తరలించటం అత్యంత హేయమైన చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వీరులపాడు మాజీ గ్రామ సర్పంచ్ వట్టికొండ చంద్రమోహన్ పేర్కొన్నారు.

సైక్లింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) అంతర్ జిల్లాల సైక్లింగ్ పోటీలకు విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల నాలుగో తేదీన నున్న వికాస్ విద్యాసంస్థల ఆవరణలో ఎస్‌జిఎఫ్ఐ కష్ణాజిల్లా యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికలలో నున్న హైస్కూల్ నుంచి 18 మంది విద్యార్థులు హాజరవ్వగా మూడు విభాగాలలో ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14 బాలికల విభాగగంలో డి లక్ష్మీభాయ్, అండర్ - 17 బాలుర విభాగంలో దాసరి రామ్ చంద్ శ్రీ ఈశ్వర్, అండర్ - 19 బాలికల విభాగంలో డి పూజిత కష్ణాజిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్ - 17, అండర్ - 19 బాలుర, బాలికల విభాగాలకు ఈ నెల 12వ తేదీ నుంచి 13వ తేదీ వరకు, అండర్ - 14 బాల బాలికల విభాగానికి ఈ నెల 16వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నరసరావుపేటలో రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నారు. ఆ పోటీలలో నున్న హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు కష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ సైక్లింగ్ పోటీలకు ఎంపికైన లక్ష్మీభాయ్, రామ్‌చంద్ శ్రీ ఈశ్వర్, పూజితను అభినందించారు. అలాగే విద్యార్థులను సైక్లింగ్‌లో పాల్గొనేందుకు ప్రోత్సహించిన పిజికల్ డైరెక్టర్ ముత్యాల వెంకటేశ్వరరావును కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవి ప్రసాద్, సెకండ్ అసిస్టెంట్ బి శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రటరీ కామినేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల గ్రామంలో మహాశివరాత్రి పండగ సందర్భంగా శ్రీ భవాని ముక్తశ్వర స్వామి వారికి దేవస్థానంలో ఈ నెల 17 నుంచి 21 వరకు జరుగు మహెూత్సవంలో భాగంగా ఈ 18 న కళ్యాణ మహెూత్సవం సందర్భంగా ముందుగా తీసుకోవలసిన తగు జాగ్రత్తల పై బుధవారం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ రవీందర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర రావు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చేటటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గట్టి బందోబస్తు తీసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాగటానికి తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. జగ్గయ్యపేట తహసీల్దార్ నాగరాజు, ఆలయ ఈవో నాగరాజు, తిరుమల గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, జగ్గయ్యపేట మునిసిపల్ కమిషనర్ కోటేశ్వరరావు, చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాశక్తి-మైలవరం : కర్నూలు జిల్లా డోన్ బార్ అసోసియేషన్ న్యాయవాది పులి దామోదరపై కొంతమంది దుండగులు దాడి చేసి, హత్యా ప్రయత్నం చేయటాన్ని నిరసిస్తూ బుధవారం మైలవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, న్యాయవాదులకు పార్లమెంట్ సమావేశాల్లో రక్షణ చట్టాన్ని తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముల్లంగి. రవికుమార్, న్యాయవాదులు పి.వి. శేషగిరిరావు,ఎస్వీ.కే. సత్యనారాయణ,వీ.టి. కిషోర్,ఏ.డి. ప్రసాద్, ఎం. శరత్ బాబు, రవి కిషోర్ పాల్గొన్నారు.

మునకళ్లలో 'పొలంబడి'

ప్రజాశక్తి -తిరువూరు : పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు మేలైన వ్యవసాయ పద్ధతులను తెలుకోవాలని వ్యవసాయ అధికారిణి పద్మ రైతులకు సూచించారు. మండ లంలోని మునకుళ్ల గ్రామంలో మేలైన వ్యవసాయ పద్ధతులు వివరించేందుకు బుధవారం పొలంబడి నిర్వహించారు. వరి ఆకు పైనుండి మూడు లేదా నాలు గు ఆకుల మధ్య ఈనె పాలిపోతుంటే జింక్ లోపంగా గుర్తించాలని ఆమె అన్నారు. మండలంలో 13,154 ఎకరాలలో వరి సాగవుతుండగా ఇప్ప టికీ 11,042 ఎకరాలు ఈ- క్రాప్ నమో దు జరిగిందని తెలిపారు. ఈ-క్రాప్ నమోదుకు, రైతు ఈ- కెవైసి చేయించుకోవటానికి ఈనెల 20వ తేదీ ఆఖరని, ఈ క్రాప్ నమోదు చేయించుకోని రైతులు తప్పని సరిగా రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని కోరారు.

దుర్గగుడి పాలకమండలి సభ్యులకు సత్కారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి వారి దేవాలయం పాలకమండలి సభ్యులుగా నియామితులై ప్రమాణ స్వీకారం చేసిన జగ్గయ్యపేటకు చెందిన నంబూరు రవి, ఆళ్లురి కష్ణవేణిలను మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వట్టి వసంత్‌కుమార్‌కు నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా, పర్యాటక శాఖా మంత్రిగా ఎనలేని సేవలు అందించి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన రాజకీయ నాయకులు వట్టి వసంత్ కుమార్ అని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఇటీవల కాలంలో వసంత్ కుమార్ స్వర్గస్తులవ్వడం దురదృష్టకరమని అన్నారు. వట్టి వసంతకుమార్ దశదిన కార్యక్రమం సందర్భంగా ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్ళ సమీపంలోని ఏంఏం పురంలో వారి స్వగహం వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో ఉదయభాను పాల్గొని వట్టి వసంతకుమార్ చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు.

పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నతవంతులు కావాలని గంపలగూడెం ఎంపీడీవో వైపీ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రధాన రహదారి పక్కనన్న ప్రత్యేక పాఠశాలను ఎంపిడిఓతోపాటు ఎంఈఓ బి సోమశేఖర్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ రాధికా రాణి లు వార్షిక తనిఖీలో భాగంగా సంయుక్తంగా పాఠశాలను సందర్శించి విద్యార్థుల శక్తిసామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలపడంతో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ మంచిగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బోధించారు. అనంతరం ఎంఈఓ రిజిస్టర్లు, పలు రకాల అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో హెచ్ఎం అవులూరి బుద్ధారెడ్డి, ఉపాధ్యాయిని బజ్జురి విజయలక్ష్మి, ఐఈడి టీచర్లు జి కృష్ణ, టి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు



సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ ప్రధమ బాధ్యత : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ ప్రథమ బాధ్యతని జిల్లా ఎస్పీ పి. జాషువా అన్నారు. స్థానిక పోలీస్ వెల్ఫేర్ కల్యాణ మండపంలో బుధవారం మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. పోలీస్, కార్యాలయ సిబ్బంది, హెూమ్ గార్డ్స్, వివిధ విభాగాలలో పనిచేస్తున్న 3063 మందికి కంప్లీట్ హెల్ప్ చెకప్ చేశారు. ముందుగా ఎస్పీ బిపి, వైద్య పరీక్షలు చేయించుకుని సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి, హెల్త్ పరిస్థితుల ఆధారంగా వైద్య చికిత్సలు అందించే దిశగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. మచిలీపట్నంతో పాటు నాలుగు సబ్ డివిజనులలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా 40 సంవత్సరాలు పైబడిన 1041 మంది సివిల్, ఏ ఆర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, హెూమ్ గార్డ్స్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసులు బందోబస్తు, క్షణం తీరికలేని విధులు, ఆహారపు అలవాట్లు, నిద్రలేమి కారణాలతో సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దష్టి కేటాయిం చడం లేదన్నారు. దీంతో అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మెగా వైద్య శిబిరంలో మొత్తం 13 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకట రామాంజనేయులు, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ఎస్ వి డి ప్రసాద్, డీఎస్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.



మెడికల్ క్యాంప ప్రారంభిస్తున్న ఎస్‌పి



శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : దక్షిణ కాశీగా వెలుగొందు తున్న ఐలూరు శ్రీ రఘునాయక రామేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 18వ తేదీ నుంచి జరగనున్న మహాశివరాత్రి ఏర్పాట్ల గురించి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం బుధవారం దేవాలయ ప్రాంగణంలో నిర్వమించారు. తహసీల్దార్ కట్ట వెంకటశివయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో దేవుని దర్శనార్థమై వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమీక్షించారు. ఆలయ ఈవో యు.జయశ్రీ, సర్పంచి పెరాటి సుజాత, ఎంపీడీవో స్వర్ణలత, సీఐ కిషోర్ బాబు, దేవాలయ చైర్మన్ ఎస్.ఎస్.వి. ప్రసాద్, ఎంపీటీసీ బిహెచ్ శ్రీలక్ష్మి, గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు లతీఫ్, ఎస్సై రమేష్, కార్యదర్శి సుభాష్ కుమార్ ఆర్టీసీ, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య ఆరోగ్య, ఫిషరీస్ వివిధ శాఖ అధికారులు పాల్గొని తామనేర్వర్తించే విధుల గురించి తెలియజేశారు.

జరిమానాగా రూ.5.42 లక్షలు వసూలు

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని విద్యుత్ వినియోగదారుల గృహ, వాణిజ్య సముదాయాలపై ఆ శాఖ విజిలెన్స్ అధికారులు బుధవారంనాడు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఇఇలు కె.వెంకటేశ్వర్లు, రామకృష్ణ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 39 బృందాలుగా ఏర్పడి 3221 గృహాలు, 220 వాణిజ్య సముదాయాల సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 2002 సర్వీసులకు అదనపు లోడు 271 కిలోవాట్ వినియోగానికి గాను మొత్తానికి రూ.5.42 లక్షలను జరిమానాగా వివించారు. వేరే కేటగిరీలో వాడుతున్న ఇద్దరు వినియోగదారులపై రూ.6500 జరిమానా విధించారు. విద్యుత్ చౌర్యం సామూహిక నేరమన్నారు. నిందితులపై కఠిన పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యానికి గురైతే సెల్ : 9440812086బీ 9440817579, 944081 4269లో సంప్రదించాలని కోరారు. ఈ తనిఖీల్లో గుడివాడ డివిజన్ పరిధిలోని ఎఇలు, ఎడిలు, జెఇలు, ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు

పెన్షన్ అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : వెలమ సంక్షేమ సంఘం సేవలు నిరుపమానమని మునిసిపల్ కమిషనర్ వి. మురళీకష్ణ అన్నారు. బుధవారం వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతినెలా జరిగే వెలమ సామాజిక పెన్షన్ కార్యక్రమంలో 28 మంది లబ్ధిదారులకు మునిసిపల్ కమిషనర్ మురళీకష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గంటా ఆనంద్, గుల్లిపల్లి ప్రభాకర్‌రావు, వద్రీ శ్రీనివాస్‌రావు, వంగపండు బాబు, ముక్కల అప్పారావు, అల్లు లక్ష్మణరావు, మడక ప్రసాద్, బ్రహ్మజీ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు యశోద ఎంపిక

ప్రజాశక్తి-కోడూరు : ఏలూరు జిల్లా డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, పెదవేగి గ్రామంలో ఫిబ్రవరి 4,5,6 తేదిలలో నిర్వహించిన అండర్- 14 బాల బాలికల రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్, క్రీడలలో వి.కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రేపల్లె యవోద అత్యంత ప్రతిభ కనపరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్ రేపల్లె కష్ణవేణి, గ్రామ సర్పంచ్ యలవర్తి. నాంచారయ్య, కోడూరు మండలం యాదవరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు ముక్కు వెంకటేశ్వరరావు , పాల కేంద్రం ప్రెసిడెంట్ రేపల్లె , సాయి, వి.కొత్తపాలెం పిఏసిఎస్ అధ్యక్షులు కోసూరు రమేష్, గ్రామ పెద్దలు రేపల్లె రాజయ్యలు విద్యార్థినిని, శిక్షణ ఇచ్చిన పిఈటి బడే.వెంకటేశ్వరరావుని అభినందించారు.



విద్యార్థినీని అభినందిస్తున్న దృశ్యం

టిడిపి పెడన మండల సమావేశం



ప్రజాశక్తి-పెడన : పెడన మండల టిడిపి సర్వసభ్య సమావేశం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెడన నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కాగిత కష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాగిత కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న అరాచకాలను దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. .ఈ కార్యక్రమంలో పెడన జడ్పిటిసి అర్జా వెంకట నగేష్, పెడన మండలం ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు కార్యనిర్వాహన కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామ్మూర్తి, గూడూరు మండలం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోపు నాగబాబు తదితరుల పాల్గొన్నారు.

భావ వ్యక్తీకరణపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో 'మోడల్స్ అండ్ టెన్సెస్ ఇన్‌కాంటెంపరరీ కాంటాక్స్' అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి విజయవాడ ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ కళాశాల ఆంగ్ల శాఖ విభాగాధిపతిగా పనిచేస్తున్న కేఎల్ చాముండేశ్వరి దేవి పాల్గొని అతిధి ఉపన్యాసం చేశారు. నిజజీవితంలో వివిధ పోటీ పరీక్షల్లో భావవ్యక్తీకరణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంలో టెన్సెస్ ఏ విధంగా ఉపయోగపడతాయో విద్యార్థులకు వివరించారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగకరమైన చరిత్ర, పౌరశాస్త్రం, ఇంగ్లీష్ అర్థశాస్త్రం మెటీరియల్ను కళాశాల గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కేవీ శాంత కుమారి, ఇంగ్లీష్ విభాగపు అధిపతి జి మణిబాబు, ఆంగ్ల అధ్యాపకురాలు వర్ల అరుణకుమారి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి బి సంధ్యశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 'భారత పురోగమన అభివద్ధిలో పారిశ్రామిక విప్లవంలో కంప్యూటర్ రంగం' అనే అంశంపై కూడా జస్ట్ లెక్చర్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వి ఆర్ సిద్ధార్థ కాలేజీ మెకానికల్ ఇంజనీర్ కి విభాగంలో ప్రొఫెసర్ గా పనిచేసి రిటైర్ అయిన ప్రొఫెసర్ జే నాగమల్లేశ్వరరావు హాజరయ్యారు. విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో వచ్చిన విప్లమాత్రం ఒక మార్పులు దాని ద్వారా పారిశ్రామిక రంగంలో వచ్చిన వినూత్న మార్పులు పురోగమనానికి ఏ విధంగా కారణమయ్యాయి అనే దానిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



కొడుకును హత్య చేసిన తల్లి



ప్రజాశక్తి-గన్నవరం : కుమారుడిని హత్య చేసిన కేసులో తల్లిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి విజయపాల్ విలేకరులకు బుధవారం తెలిపారు. ఉంగుటూరు మండలం పెద్ద అవుటుపల్లి గ్రామం జిల్లా పరిషత్ స్కూల్ దగ్గరలో ఉప్పలపాటి దీప్ చాండ్ (29)ను అతని తల్లి ఉప్పలపాటి రామదేవి హత్య చేసినట్లు డిఎస్పి తెలిపారు. మృతుడు ఉప్పలపాటి దీప్‌చాండ్‌కు వివాహం కాలేదని, ఇళ్ళకు ఎలివేషన్ వర్క్ చేస్తూ ఉంటాడన్నారు.కొంతమంది దగ్గర ఎలివేషన్ వర్క్ చేస్తానని డబ్బులు తీసుకొని పని చేయకపోవడం, ఎక్కడ పడితే అక్కడ అప్పులు చేయడంతో అప్పుల వారు వచ్చి డబ్బులు అడుగుతుండడంతో పరువుపోయి మనస్థాపం చెంది ఈనెల 7వ తేదీన దీప్‌చంద్ నిద్రిస్తున్న సమయంలో రోకలిబండతో కొట్టగా అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. ఈ మేరక మృతుడి తల్లిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

నూతన పాలకవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : పమిడిముక్కల టీచర్స్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ నూతన పాలక వర్గాన్ని గండిగుంటలోని కార్యాలయంలో బుధవారం ఎన్నుకున్నటఉల ఎన్నికల అధికారి నాగపణికుమారి తెలిపారు. అధ్యక్షుడిగా వీరంకి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షు రాలుగా కె.శ్యామలకుమారి, కార్యదర్శిగా ఎన్వీ సుబ్బయ్య, డైరెక్టర్లుగా వి.పద్మజ, కె. సతీష్ కుమార్, పి. మురళీమోహన్, ఆర్.మాధవీతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పి. పాండురంగప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దిలీప్ పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ తూర్పు బైపాస్ రోడ్ విషయమై మచిలీపట్టణం ఎంపి బాలశౌరి ఢిల్లీ లో కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలిసినట్లు వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విజయవాడ తూర్పు వైపు నిర్మించ తలపెట్టిన బైపాస్ రోడ్ కష్ణా జిల్లాలోని పొట్టిపాడు నుండి గుంటూరు జిల్లా కాజ గ్రామం వరకు మొత్తం 49.30 కిలోమీటర్ల పొడవున రోడ్ నిర్మాణపు ప్రతిపాదనల గురించి చర్చించారన్నారు. ఇప్పటికే విజయవాడ పడమర వైపు చినఔట్ పల్లి నుండి గొల్లపూడి మీదుగా కాజ గ్రామంవరకు బైపాస్ నిర్మాణం జరుగుతున్నందున, దానికి కొనసాగింపుగా తూర్పు వైపు కూడా బైపాస్ రహదారి నిర్మాణం జరిగితే విజయవాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వివరించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకొని నిర్మాణానికి అనుమతులు మంజూరుకు ఆదేశాలు ఇచ్చినందుకు మంత్రికి కతజ్ఞతలు తెలిపారన్నారు. విజయవాడ రూరల్ మండలం లోని నున్న, నైనవరం, అంబాపురం, వి.కే.కండ్రిక, పాతపాడు మొదలైన గ్రామాలకు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలలని కోరారన్నారు.



స్కూల్ గేమ్స్‌లో చంద్రశేఖర్ ప్రతిభ

ప్రజాశక్తి-కోడూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు ఏలూరు జిల్లాలో జరిగిన సాఫ్ట్ బాల్ బాయ్స్ అండ్ లేడీస్ స్టేట్ టోర్నమెంట్‌లో కృష్ణాజిల్లాకు స్టేట్ రెండో స్థానం లభించింది. ఈ పోటీల్లో సాలెంపాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కె. చంద్రశేఖర్ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీర్జా అలీ రజా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పిడి గాజుల లక్ష్మీప్రసాద్‌ను విద్యార్థిని పాఠశాల పిఎంసి చైర్మన్ కె.సముద్రాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

గ్యాస్ ఆటోలుగా మార్చాలి: దుర్గారావు

ప్రజాశక్తి-విజయవాడ: డీజిల్ ఆటోలను గ్యాస్ ఆటోలుగా మార్చడంతో పాటు ఇబ్బందిగా తయారయిన 64 64 మెమోను రద్దు చేయాలని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు కె దుర్గారావు డిమాండ్ చేశారు. స్థానిక బిఆర్‌టిఎస్ రోడ్డులోని నండూరి ప్రసాదరావు భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కష్ణాజిల్లాలో ఉన్న పెనమలూరు, కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు ప్రాంతాలలో తిరుగుతున్న ఆటోలు ఎన్‌టిఆర్ జిల్లాలో తిరగటానికి అనుమతిని రద్దు చేస్తూ ఇచ్చిన 64 64 మెమోను తక్షణం రద్దు చేసుకోవాలని కోరారు. పెనమలూరు, కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు ప్రాంతాలలో ఉన్నవారు వైద్యం నిమిత్తం జీవనోపాధి కోసం విజయవాడకు వచ్చే ప్రయాణికులు ఎక్కువగా ఉంటారని తెలిపారు. ఆటో గ్యాస్ బండలు క్లీనింగ్ విజయవాడలో ఏర్పాటు చేయాలని కోరారు. కూత వేటు దూరంలో ఉన్న వీరంతా వేలాది రూపాయల జరిమానాలు విధించే జిఒ నెంబర్ 21 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం. హనుమంతరావు, నగర నాయకులు డి.కోటయ్య, పి.తిరుపతయ్య జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ చౌర్యం నేరం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని విజయవాడరూరల్ ఈఈ జిబి శ్రీనివాసరావు అన్నారు. ఇబ్రహీంపట్నం ఎడిఇ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో 40 బృందాలుగా ఏర్పడి 3141 గృహ సర్వీసులు, 354 వాణిజ్య సముదాయాల సర్వీసులు తనిఖీ చేశామన్నారు. 696 సర్వీసులకు అదనపు లోడుగా గుర్తించి 6.18 లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఒకే ఇంట్లో రెండు సర్వీసులు ఉండటాన్ని గుర్తించి వారికి రూ.5 వేలు జరిమానా విధించామన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డిఈఈ బి నవీన్‌కుమార్, ఇబ్రహీంపట్నం డిఈఈ కెవై కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ: డోన్‌లో సీనియర్ న్యాయవాది, డోన్ బార్ అసోసియేషన్ ట్రెజరర్ పులి దామోదర్‌పై కొన్ని అసాంఘిక శక్తులు కలిసి దాడి చేయడాన్ని ఖండిస్తూ నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం ఆధ్వర్యంలో నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు బుధవారం విధులను బహిష్కరించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల మీద దాడులు పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బొందలపాటి రామకృష్ణ, బండి మల్లికార్జునరావు, ఎన్.శ్రీరామ్మూర్తి, దగ్గుబాటి కమలాకర్, పి.హరికిరణ్, విజయ్ కుమార్, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శివశక్తి నగర్ వద్ద బస్‌స్టాప్ ఏర్పాటు

ప్రజాశక్తి-భవానీపురం: విజయవాడ రూరల్ ప్రాంతంలోని శివశక్తి నగర్, ఓమ్ శక్తినగర్ ప్రాంతాల్లో ఏపిఎస్ ఆర్టీసీ ఏర్పాటు చేసిన రిక్వెస్ట్ బస్టాప్‌ను బుధవారం విశ్రాంత విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బైటారి సూర్యప్రకాశరావు ప్రారంభించారు. విద్యాధరపురం ఆర్టీసి డిపో మేనేజర్ కనకమేడల సుబ్రహ్మణ్యేశ్వరరావు రిక్వెస్ట్ స్టాప్‌కు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుమారి దాసు, జ్ఞానేష్, రాయల కష్ణ, జమ్ము శ్రీనివాసరావు, బైటారి కమలిని తదితరులు పాల్గొన్నారు.



తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-నందిగామ: ఈ నెల 17 నుండి 20 వరకు దాములూరు-కూడలి వద్ద వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారి దేవస్థానం తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. క్యూ లైన్ల ఏర్పాటు, జల్లు స్నానాలు, వైద్య శిబిరాల ఏర్పాటు, యాత్రికులకు భోజన సౌకర్యాలు, 18న స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహారావు, ఆలయ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి వాసిరెడ్డి భూపాల్, దాములూరు సర్పంచ్ గాదెల రామారావు, ఎస్సై పండుదొర పాల్గొన్నారు.

వరుణ్ కార్డియాక్‌లో కవాట మార్పిడి చికిత్స



ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నగరంలోని డాక్టర్ వరుణ్ కార్డియాక్ సెన్సెస్‌లో అత్యాధునిక టావీ చికిత్సతో కవాట మార్పిడి విజయవంతంగా నిర్వహించినట్లు ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ వరుణ్ గుంటూరు తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల హాస్పటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామలింగేశ్వరనగర్‌కు చెందిన 86 సంవత్సరాల బాపనమ్మ అధిక బరువుతో తీవ్ర ఆయాసంతో బాధపడుతూ తమ హాస్పటల్‌కు వచ్చినట్లు తెలిపారు. రికరెంట్ హార్ట్ ఫెయిల్యూర్ (పల్మనరీ ఎడిమా)గా గుర్తించినట్లు తెలిపారు. దీనికి తోడు ఆమెకు ఫిట్స్ కూడా ఉందన్నారు. క్రిటికల్ సింప్టమాటిక్ అవోటిక్ స్టినోసిస్‌గా గుర్తించినట్లు తెలిపారు. గుండె నుండి శరీరానికి రక్త సరఫరా నిలిచిపోయే స్థితిలో దాదాపు వెంటిలేషన్ మీదకు తీసుకునే దశలో ఆసుపత్రికి వచ్చిన ఆమెకు చికిత్స అందించినట్లు తెలిపారు. మినిమల్ యాక్సిస్‌లో విజయవంతంగా టావి చికిత్సను (తొడభాగం నుండి కవాట మార్పిడి) నిర్వహించినట్లు తెలిపారు. 48 గంటల్లో ఆమె నడిచినట్లు తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఈ కవాట మార్పిడి చికిత్సను ఆసుపత్రిలో ప్రారంభించిన ఆరు మాసాల్లోనే ముగ్గురు వృద్ధ మహిళలకు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

షేక్ రాజా ఆస్పత్రిలో మెరుగైన వైద్యం : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: షేక్ రాజా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు కషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. జనవరిలో 7,567 మందికి వైద్యం అందించినట్లు తెలిపారు. బుధవారం ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వెలంపల్లి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రిలో జరిగిన వివిధ రకాల అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఆసుపత్రి అభివద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. అన్ని విభాగాలకు వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వాణిశ్రీ, సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.



ఆసుపత్రి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలంపల్లి



'ప్రజ్ఞా వికాసం' గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు నిర్వహించనున్న ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్షలో విద్యార్థులు పాల్గొనాలని ఎస్ఎఫ్ఐ ఎస్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు కోరారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్, కొండపల్లి క్రాంతిహైస్కూల్, కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మోడల్ పరీక్ష గోడపత్రికను క్రాంతి విద్యాసంస్థల అధినేత వెనిగళ్ల మురళీమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 20న సోమవారం పరీక్ష మధ్యాహ్నం 2 నుండి 3.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు ఫోన్ నెంబర్ 9010849524ను సంప్రదించాలని కోరారు.

మరియ నివాస్ స్కూల్లో టెక్నోత్సవం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ శివారు సిలవగిరిలోని మరియ నివాస్ హైస్కూల్లో బుధవారం సైన్స్ ఎక్స్‌పో టెక్నోత్సవం ఘనంగా నిర్వహించారు. స్పార్క్ సైంటిఫిక్ ఇంక్యుబేటర్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పోకు మంచి స్పందన లభించింది. పాఠశాల విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులు రూపొందించి అతిథులను మైమరిపింప చేశారు. ఎలక్ట్రానిక్స్ పరికరాలు, డ్రోన్ కెమెరాలు, టెలిస్కోప్, రాకెట్ రైడింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్ ప్రాజెక్టులు ఎగ్జిబిషన్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నందిగామ ఏసిపి జి.నాగేశ్వరరెడ్డి, నందిగామ ఉప విద్యాశాఖ అధికారి గౌరీ శంకర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ ఎస్.సాయి సందీప్, కెవిఆర్ కాలేజి ఫిజిక్స్ హెచ్ఓడి యర్రంరెడ్డి గాంధీ, మరియ నివాస్ కరస్పాండెంట్ సిస్టర్ జోస్పెన్ సవరమిత్, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



రూరల్ తహశీల్దార్‌గా జాహ్నవి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండల తహశీల్దార్‌గా పి.జాహ్నవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న డిప్యూటీ తహసీల్దార్ గుమ్మడి విజయకుమార్ ఆమెకు బాధ్యతలు అప్పగించారు. రెండేళ్ల పాటు విజయవాడ రూరల్ మండల ట్రైనీ తహశీల్దార్‌గా జాహ్నవి విధులు నిర్వహించనున్నారు. ఆమె ఇప్పటి వరకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించారు. మండల సర్వేయర్ రమేష్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రాంసింగ్, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు. అలాగే వైసిపి రూరల్ నేతలు తహశీల్దార్ జాహ్నవిని మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ పరమైన సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, నున్న సొసైటీ చైర్మన్ పోలారెడ్డి చంద్రారెడ్డి, నాయకులు భీమవరపు ముత్తారెడ్డి, అంగజాల హనుమాన్ కోరారు.





మార్కెట్లోకి జెమిని ఆయిల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వంట నూనెల జాబితాలో అగ్రగామిగా ఉన్న జెమిని ప్యూరిట్ బ్రాండ్ ఆయిల్‌ను నగర మార్కెట్‌లోకి విడుదల చేసినట్లు సంస్థ బిజినెస్ హెడ్ అవినాష్ త్రిపాఠి తెలిపారు. ఎం.జి.రోడ్డులోని హోటల్ ఫార్చ్యూన్ మురళిలో బుధవారం ఆయిల్ ఉత్పత్తులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్గిల్ ఫుడ్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా విజయవాడ నగరంలో విడుదల చేసినట్లు తెలిపారు. అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించడంలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. రానున్న కాలంలో వంట నూనెల్లో మరిన్ని ఉత్పత్తులను తీసుకురానున్నట్లు తెలిపారు.

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-విజయవాడ: పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఒ) సివి రేణుక కోరారు. స్థానిక సూర్యారావుపేటలోని కర్నాటి రామమోహన్‌రావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను డిఇఒ బుధవారం సందర్శించి, స్కూల్ నిర్వహణ, పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు తరగతుల నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం నాంచారయ్య, పాఠశాల సూపర్‌వైజర్ షేక్ సైదాసాహేబ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-భవానీపురం: కెబిఎన్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీల్లో సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు చెప్పారు. సైన్స్ దినోత్సవ పోస్టర్‌ను కళాశాల కమిటీ కార్యాలయంలో కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెంపొందించటం, వైజ్ఞానిక అంశాలపై పట్టు సాధించే దిశగా వారిని ప్రోత్సాహించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. 27వతేదీన ఎనిమిది, తొమ్మిది తరగతి విద్యార్థులకు సైన్స్ స్టోరీ టెల్లింగ్, పోస్టర్ ప్రెజంటేషన్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్ పోటీలు ఉంటాయన్నారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు ఫిరియాడిక్ టేబుల్ క్విజ్, కార్బన్ మాల్ మేకింగ్ పోటీలుంటాయన్నారు. 28వ తేదీన యుజీ, పీజీ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, డాక్టర్ టీ. భాగ్యకుమార్, పీఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, కే. మోహన్‌బాబు (షైన్), షైన్ డైరెక్టర్ కే. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'టిడిపికి ప్రజలే బుద్ధి చెబుతారు'

ప్రజాశక్తి-విజయవాడ: టిడిపి నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ప్రజలు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్తారని వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకటసత్యనారాయణ అన్నారు. విఎంసిలోని తనచాంబర్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుద్దా వెంకన్న, ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు తనపై అవాకులు చవాకులు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. 1998 నుంచి తనపై ఎటువంటి కేసులు లేవని అన్నారు.

పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు డిఎస్పి మహబూబ్ బాషా, సిఐలు జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో పనిచేస్తున్న 45 సంవత్సరాలు పైబడిన సిబ్బందికి బుధవారం అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మెగా



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పోలీసులు

హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. డిఎస్పి పర్యవేక్షించారు. 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ డి.నాగలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది హెల్త్ చెకప్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ చేయూత

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక మండలం సొర్లగొంది గ్రామానికి చెందిన వనమాల సంపూర్ణమ్మ భర్త సముద్రాలు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. నాగాయలంక రెడ్ క్రాస్ సంస్థ తరపున ప్రెసిడెంట్, తహశీల్దార్ జి.విమలకుమారి, చైర్మన్ భోగాది శివ విష్ణువర్ధన్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ వనమాల నాంచారమ్మ, గాలి దేవుడు దంపతుల, గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబ సభ్యులకు తాత్కాలికంగా నివాసం ఉండటానికి టార్బన్లు, చాప, దిండ్లు, దుప్పట్లు, దోమతెర, 25 కేజీల బియ్యం, సరుకులు, కూరగాయలు, బక్కెట్లు, వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు అందజేశారు. రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ మునగాల కుటుంబరావు, విఆర్ఒ శ్రీనివాసరావు, వనమాల రమేష్, యర్రంశెట్టి నాగపవన్, పిరాటి బలరామ్, తుంగల చరణ్, పొన్నూరు భాను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రేరణా తరగతులు

ప్రజాశక్తి-గన్నవరం

స్థానిక గన్నవరం గవర్నమెంట్ పాలిటెక్నిక్



మాట్లాడుతున్న వలివేటి సతీష్

కళాశాలలో రోటరీ క్లబ్ విజయవాడ వారి సహకారంతో 'విద్య, ప్రేరణ'పై సదస్సు జరిగింది. విశాఖపట్టణానికి చెందిన ప్రముఖ రాష్ట్ర మానసిక తత్వవేత్త, ప్రేరణ కర్త వలివేటి సతీష్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మక శక్తిని, సామర్థ్యాన్ని వెలికితీసి ఎలా పదును పెట్టాలో ఉదాహరణలతో వివరించారు. రోటరీ క్లబ్ నుంచి రామ్మోహన్‌రెడ్డి, చైతన్య, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ బి.మురళీకృష్ణ, శాఖాధిపతి వివి కృష్ణమోహన్, సీనియర్ అధ్యాపకులు వి.ఎలీషా, రామకృష్ణంరాజు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

మూడు గృహాలు దగ్ధం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని విన్నకోట గ్రామంలో మూడు పూరిల్లు బుధవారం దగ్ధమయ్యాయి. యానాదుల కాలనీలో నివాసం ఉంటున్న ఈగ అంకాలు, ఈగ రామయ్య, పేరేంటి తులసిల పూరిళ్లు దగ్ధమయ్యాయి. మూడు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఉదయం ఇంటిదగ్గర కట్టెల పొయ్యిలో వంట చేసుకుని పొలం పనులకు వెళ్లిపోయారు. ఆ పొయ్యిలో కొద్దిగా ఉన్న నిప్పు మంటలుగా చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. మండల రెవెన్యూ ఆఫీసర్ నాగరాజు పరిశీలించి వివరాలు సేకరించారు.

రక్తదాతలకు ప్రశంసా పత్రాలు



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్సిటీలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ యూనిట్ తరపున గవర్నర్ బిస్వభూషన్ హరిచందన్ సంతకం చేసిన ధ్రువ పత్రాలను ఉపకులపతి వర్యులు ఆచార్య కే. రామమోహన్ రావు , రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్ చేతుల మీదుగా అందచేసి అభినందనలు తెలిపారు.

ఢిల్లీ పెరేడ్‌కు హాజరైన విద్యార్థికి విసి ప్రశంసలు

కృష్ణా యూనివర్శిటీలోని ఇంజనీరింగ్ క్యాంపస్ ఎన్ ఎస్ ఎస్ విభాగం నుండి బి.గోపి విద్యార్థి ఢిల్లీలోని ఎర్రకోటపై జరిగిన 73వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నాడు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ దాంకర్, ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసలను అందుకున్నారు. అనంతరం గవర్నర్ బిస్వభూషన్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలిసి ప్రశంసలు అందుకున్నారు. బుధవారం వర్శిటీ ఉపకులపతి ఆచార్య కె.రామమోహనరావు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి గోపిని అభినందించారు. మున్ముందు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గోపిని గవర్నర్ వెన్ను తట్టారు. కళాశాలలోని అన్ని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల విద్యార్థులు కూడా కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితం అవ్వకుండా అన్ని రంగాల్లోనూ చురుకుగా ఉండి నైపుణ్యాన్ని సాధించాలన్నారు. వర్శిటీ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త, క్యాంపస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంబాబురెడ్డి,డాక్టర్ వి.సుజయ్, లలిత్, శ్రీకాంత్ ఉన్నారు.

క్రికెట్‌లో ద్వితీయ స్థానం

మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో నిర్వహించిన ఈస్ట్ జోన్ అంతర్ కళాశాలల



పెరేడ్‌కు హాజరైన విద్యార్థికి అభినందన

క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన పోటీల్లో కృష్ణాయూనివర్శిటీ జట్టు పాల్గొని ద్వితీయ స్థానం సాధించింది. గుడివాడ ఏఎన్నార్ కళాశాల జట్టుకు కృష్ణా యూనివర్సిటీ జట్టుకు మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. వర్శిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బాబురెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.



క్రీడాకారులకు అభినందనలు

భారీ అన్న సమారాధన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక సంత రోడ్డులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి 70వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం భారీ అన్న సమారాధనను నిర్వహించారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్‌చైర్మన్ పాలేటి చంటి ప్రారంభించారు. ఉత్సవ ప్రోత్సాహకులు పల్లెం రామచంద్రరావు, కాగితం రాధాకష్ణ, కె.రవిశంకర్, శాయన దుర్గాప్రసాద్, బొచ్చు వెంకటాంజనేయులు గుడివాడ సత్యనారాయణ గుప్తా, పుల్లేటి పాపారావు, కాగితం రుక్మిణి, నారగని శ్రీలత, గోద్రు వీరమ్మ, సింగంశెట్టి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



బెరాకా మినిస్ట్రీస్ చేయూత స్ఫూర్తిదాయకం : డిఆర్ఓ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మచిలీపట్నం బెరాకా మినిస్ట్రీస్ చేయూత స్ఫూర్తి దాయకమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో బెరాకా సంస్థ



కిట్లను అందజేస్తున్న డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు

అధ్యక్షులు కిరణ్‌పాల్ ఆధ్వర్యంలో రూ.1.70 లక్షలు విద్య, వైద్యం కోసం పేదలకు డిఆర్ఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బాధితులకు అందించారు. వీరిలో ఒక విద్యార్థినికి లాప్ టాప్, అంగ వైకల్యంతో బాధపడుతున్న వృద్ధునికి ట్రై సైకిల్, ఇనుగుదురు పోలీస్ స్టేషన్‌కు సిసి కెమెరాను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎందరో పేద, వికలాంగులకు చేయూత అందించడమే కాక విద్య వైద్య కోసం సాయం అందిస్తున్న బెరాకా మినిస్ట్రీస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. బెరాక సంస్థ నిర్వాహకులు డాక్టర్ కిరణ్ పాల్ సేవా దృక్పథంతో ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. బెరాకా సంస్థ అధినేత కిరణ్ పాల్ మాట్లాడుతూ బి.టెక్ విద్యార్థినికి రూ.55 వేలు ఖరీదు చేసే లాప్ టాప్, బి.ఫార్మసీ, స్కూల్ విద్యార్థులు 4 గురికి వైద్య చేయూత నిమిత్తం రూ.35 వేలు, గత 10 సంవత్సరాల నుండి నడవలేక అంగవైకల్యంతో బాధపడుతున్న బి.నరసింహారావుకు రూ.15 వేలు ఖరీదు చేసే ట్రై సైకిల్, ఇనుగుదురు పోలీస్ స్టేషన్‌కి రూ.50 వేలు ఖరీదు చేసే సిసి.కెమెరాను తమ బెరాకా సంస్థ ద్వారా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిశెట్టి డానియల్, వెలుగు ఫౌండేషన్ అధినేత చందమామ బాబు, ఇసి మెంబర్ సూరత్ ప్రసాద్, ఆకూరి ప్రభుదేవా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

హనుమంతపురం గ్రామ సర్పంచ్ రాంబాబు

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలతో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ తోడ్పాటుతో పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం గ్రామాన్ని అభివృద్ధే ధ్యేయంగా అగ్రస్థానంలో నిలపటానికి తనవంతుగా కృషిచేస్తున్నానని ఆ గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం కళ్లముందు కనిపించేలా సిఎం వైఎస్ జగన్ గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటుచేసి పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నారన్నారు. అన్ని తరగతుల ప్రజల సంక్షేమం కోసం



నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. గ్రామంలో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. రైతు భరోసా కేంద్రం రూ.21 లక్షలతోనూ, రూ.17 లక్షలతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేస్తున్నామన్నారు. గ్రామంలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించటానికి ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు. త్రాగునీటి సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. పార్టీలు, కుల,మత, ప్రాంతం వంటి ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా అన్ని తరగతుల ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తున్నామన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో నిరంతరం గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషిచేస్తున్నామన్నారు.

గృహాలు నిర్మించుకోకపోతే నివేశనా స్థలాలు రద్దు : అధికారుల హెచ్చరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని పాత ఎడ్ల లంక వెళ్లే దారిలో ఏర్పాటుచేసిన జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులు తక్షణమే



లబ్ధిదారులతో మాట్లాడుతున్న గృహనిర్మాణశాఖ అధికారులు

గృహాలు నిర్మించుకోకుంటే వారి నివేషన స్థలాలు వేరే వారికి కేటాయిస్తామని అధికారులు హెచ్చరించారు. బుధవారం రెవెన్యూ, హౌసింగ్, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులకు గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఆ లేఅవుట్లో మొత్తం 870 ప్లాట్లు కేటాయించగా అందులో 570 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలకు ముందుకు వచ్చారు. అందులో 150 మంది మాత్రమే నిర్మాణాలు ప్రారంభించి వివిధ దశల్లో ఉన్నాయి. మిగిలినవి కనీసం గ్రౌండ్ కూడా కాకపోవడంతో దీనిపై అధికారులు లబ్ధిదారులపై ఒత్తిడి తెస్తున్నారు. గృహ నిర్మాణాలు చేపట్టే వారికి డ్వాక్రా రుణాలు అందజేయడంతో పాటు బిల్లులు కూడా త్వరితగతిన అందజేస్తామని అధికారులు తెలిపారు. అందువల్ల నిర్మాణాలు చేపట్టాలనీ, లేనిపక్షంలో వారి స్థలాలను వేరే వారి కేటాయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వోలు సిద్ధబత్తిన నారాయణరావు, వాసంతి చాందినీలత, మండల పరిషత్ సూపర్డెంట్ అతావుల్లా, హౌసింగ్, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు రుణ సదుపాయం కల్పించాలి: యుసిడి పిఒ శకుంతల

ప్రజాశక్తి-విజయవాడ : సంక్షేమ పథకాల అమలుకు బ్యాంకర్లు రుణ సదుపాయం కల్పించాలని నగరపాలక సంస్థ యుసిడి పిఒ కె శకుంతల కోరారు. స్థానిక విఎంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో విఎంసి ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్‌తో యుసిడి పిఒ విభాగం అధికారులు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ యుసిడి శకుంతల మాట్లాడుతూ...237 గ్రూపులు, 2,370 మంది సభ్యులు, పేదలందరికీ ఇళ్లు స్కీమ్‌లో 500 మంది లబ్దిదారులకు గృహ వసతి కల్పనకు రుణ సదుపాయం కల్పించడానికి ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు ముందుకు రావాలని కోరారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానంలో

రాజకీయపార్టీలదే కీలక పాత్ర : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేసేందుకు రాజకీయపార్టీల పాత్ర కీలకమని బూత్ లెవల్ అధికారి, రాజకీయపార్టీల ఏజెంట్ల సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసందానం పై బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆయన కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఆధార్ సంఖ్యను లింక్ చేసేందుకు ఎన్నికల సంఘం ఫారం 6 బి ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 16 లక్షల 27 వేల మంది ఓటర్లకు ఆధార్ కార్డులను అనుసందానం చేయడం జరిగిందన్నారు. మరో 4 లక్షల మంది ఓటర్లకు ఆధార్ అనుసందాన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. మార్చి 2023 నాటికి పూర్తి స్థాయిలో ఆధార్ అనుసందాన ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంంఘం సూచించడం జరిగిందన్నారు. విజయవాడ నగర పరిధిలోని పశ్చిమ తూర్పు సెంట్రల్ శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజకవర్గంలో దాదాపు లక్ష చొప్పున మూడు లక్షల మంది ఓటర్లకు ఆధార్ అనుసందానం చేయవల్సి వుందని మిగిలిన నాలుగు నియోజకర్గంలో మరో లక్ష మంది ఓటర్లకు ఆధార్ అనుసందానం ప్రక్రియ పూర్తి చేయవలసి ఉందన్నారు. బూత్ స్థాయి అధికారులతో నెల రోజుల పాటు ఓటర్ అనుసందానంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని,


హాజరైన వివిధ పార్టీల నేతలు

రాజకీయపార్టీలకు చెందిన బూత్ ఏజెంట్లు ఆధార్ అనుసందానం ప్రక్రియకు సహకారం అందించేలా రాజకీయపార్టీలు కృషి చేయాలని కోరారు. బూత్ లెవల్ అధికారి రాజకీయపార్టీ ఏజెంటు ప్రతి ఇంటిని సందర్శించి ఆధార్ అనుసందానం కాని ఓటర్లను గుర్తించి ఆధార్ అనుసందానం చేసేలా చర్యలు తీసుకోవాలని తద్వారా పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అవకాశం వుంటుందన్నారు. అన్‌లైన్, ఆఫ్‌లైన్‌విధానాలలో ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఫారం 6 ఏ కు సంబంధించి ఎన్‌ఆర్‌ఐ ఓటర్ల నమోదు విషయంలో ఎటువంటి మార్పులు లేవని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ఓటర్ల జాబితా సవరణలు, ఆధార్ అనుసందానం, 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లగా నమోదు అయ్యేందుకు నూతన మార్గనిర్దేశకాలపై అవగాహన ఏర్పచుకుని గుర్తుంపు పొందిన రాజకీయపార్టీలు, అధికారులు సమన్వయంతో పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి సహకరించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం అవసరం లేదని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తమ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి తెలిపిందన్నారు. ఈ ప్రక్రియ పట్ల ప్రజల్లో ఒకింత సందేహం, ఆందోళనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు చెప్తున్నట్లు నేటికీ 62 శాతం మాత్రమే ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తయిందంటేనే పరిస్థితి అర్థం అవుతుందన్నారు. ఇప్పటికే ఉన్న 13 కార్డుల్లో ఏదో ఒకదానికి తీసికెళ్లి ఓటు వేయవచ్చన్నారు. అలాగే వార్డు వాలంటీర్లు ఎన్నికల ప్రచారం చేయరాదని, ఎన్నికల డ్యూటీ ఇవ్వరాదని ఎన్నికల కమిషన్ చెబుతుంటే దానికి విరుద్ధంగా రెవెన్యూ మంత్రి ఎన్నికల ప్రచారంతోపాటు ఎన్నికల్లో పాల్గొనవచ్చని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రెవెన్యూ మంత్రి వ్యాఖ్యలు సరికాదన్నారు. ఈ సమవేశంలో డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, వైసిపి ప్రతినిధి వై.ఆంజనేయరెడ్డి, టిడిపి ప్రతినిధి సి హెచ్ ఉషారాణి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి.కిరణ్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి హెచ్. కోటేశ్వరరావ పాల్గొన్నారు.

ఉగాదిన 16 వేల సామూహిక గృహ ప్రవేశాలు

ఇళ్లను సిద్ధం చేయాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశం



ప్రజాశక్తి - విజయవాడ : నిర్మాణం తుది దశలో ఉన్న లబ్దిదారులతో ముఖముఖి మాట్లాడి వారికి ఎదురైన సమస్యలను పరిష్కరించడం ద్వారా మార్చి 22న 16 వేల సామూహిక గృహ ప్రవేశాల లక్ష్యాన్ని పూర్తి చేసి గృహాలను సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. జిల్లాలో జగనన్న గృహ నిర్మాణాలు, నాడు-నేడు పనుల ప్రగతి, జగనన్నకు చెబుదాం సమస్యల పరిష్కారం పై స్థానిక కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్‌కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్‌లు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో జగనన్న కాలనీలలో నిర్మిస్తున్న గృహాలలో మార్చి 22వ తేది ఉగాది పర్వదినం రోజున సుమారు 16 వేల 347 గృహాలలో లబ్దిదారులతో గృహ ప్రవేశాలు జరిపించాలని లక్ష్యంగా నిర్ధేశించుకున్నామన్నారు. ఇప్పటికే 7,276 గృహ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మరో 9071 గృహాలు పూర్తి చేయవలసి వుందన్నారు. వీటిలో 2,807 గృహాల నిర్మాణం తుది దశలో ఉన్నాయన్నారు. తుది దశ నిర్మాణంలో ఉన్న గృహాలకు చెందిన లబ్దిదారులతో వెంటనే ముఖముఖి మాట్లాడి నిర్మాణం పూర్తి చేయడంలో వారికి ఎదురైన సమస్యలను గుర్తించాలన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి సాధ్యమైనంత త్వరలో నిర్మాణాలను పూర్తి చేసి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 3,768 గృహాలు రూప్ లెవల్ దశలో ఉన్నయని, 2,496 గృహాలు రూప్ లెవల్ నుండి రూప్ కాస్టింగ్ దశకు చేరుకోవడం జరిగిందన్నారు. రూప్ లెవల్ రూప్ కాస్టింగ్ లెవల్‌లో ఉన్న గృహా నిర్మాణాలను పూర్తి చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని తూర్పు పశ్చిమ సెంట్రల్ నియోజకవర్గాల లబ్దిదారులకు కేటాయించిన లే అవుట్లలో ప్రారంభించవలసిన గృహలు, మండలాలు, మున్సిపల్ పరిధిలోని లేఅవుట్లలో ప్రారంభించవలసిన గృహా నిర్మాణాలను పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్ధేశించుకోవాలన్నారు. ప్రతి వారం 500 రూప్ లెవల స్థాయిలోని నిర్మాణాలను రూప్ కాస్టింగ్ స్థాయిలోకి తీసుకురావాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్యాలను సాధించండలో అలసత్వం వహించే మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, యంపిడివోలు, హౌసింగ్ ఏఇలతో కూడిన టీమ్ సభ్యులు భాధ్యత వహించవలసి వస్తోందని కలెక్టర్ హెచ్చరించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న అదనపు తరగతి గదులు, కాంపౌడ్ వాల్స్, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతుల నిర్మాణాలను వివిధ దశలలో చేపడుతున్నామన్నారు. జిల్లాలో 587 పాఠశాలలో 250 అదనపు తరగతి గదులు, 166 కాంపౌడ్ వాల్స్, 391 టాయిలెట్లు, 319 వంటగదుల నిర్మాణ పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిర్మాణాలను పూర్తి చేసేందుకు విద్యా శాఖ, ఇంజనీరింగ్, సమగ్ర శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ అధికారులు పనులను వేగవంతం చేసి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకనూ పంపిణీ చేయవలసిన పెండింగ్ పత్రాలపై అందుబాటులో లేని లబ్దిదారులకు సమాచారం అందించి పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. లంక భూముల లీజుకు సంబంధించి రెన్యూవల్ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 27 అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో మున్సిపల్ అడ్మిన్‌స్ట్రేషన్ 5 పంచాయతీరాజ్ 5 గ్రామ వార్డు సచివాలయం 4 పోలీస్ 3 హౌసింగ్ 2 పౌరసరఫరాలు , వక్ఫ్‌బోర్డ్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, మైన్స్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, సర్వే లాండ్ రికార్డు, జలవనరులు శాఖలకు చెందిన ఒక్కొక్క అర్జీలు ఉన్నాయన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పిడి శ్రీదేవి, డిఇ రవికాంత్, డిఇవో సివి రేణుక, కలెక్టరేట్ భూ విభాగ సూపరిండెంట్ యం దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

బందరు పోర్టుకు ఫైనాన్స్ కార్పొరేషన్ రుణ పరిమితి పెంపు

రోడ్లు, రైలు ట్రాక్ నిర్మాణానికి ప్రైవేటు భూములను సేకరించేందుకు ప్రిలిమనరీ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. తాజాగా నిధులు అందుబాటులోకి రావడంతో ధరను నిర్ణయించి భూ సేకరణ జరపడానికి మార్గం సుగమమైంది.

రెండు మండలాలుగా బందరు

బందరు మండలాన్ని రెండుగా విభజిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో బందరు మండల నైసర్గిక స్వరూపం త్వరలోనే మారనుంది. ఉత్తర, దక్షిణ మండలాలుగా విభజించేందుకు కృష్ణాజిల్లా అధికార యంత్రాంగం తొమ్మిది నెలల క్రితమే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

ధాన్యం సేకరణ, ప్రజాపంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట


మంత్రి తెలిపారు. ఈ సెంటర్ కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకూ ప్రత్యక్ష ప్రసారం ద్వారా మోనటరింగ్ చేస్తూ ఎంఎల్ఎస్ గోడౌన్‌లు, రైస్ మిల్లులు, స్టేజ్ -1, 2 రవాణా, ధాన్యం సేకరణ, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన వ్యవహారాలను మంత్రి తెలిపారు. ధాన్యం సేకరణ, ప్రజాపంపిణీ వ్యవస్థలో మొబైల్ వాహనాల ద్వారా లబ్ధిదారులకు సరుకుల సరఫరా, ఎంఎల్ఎస్ గోడౌన్‌లను, స్టేజ్ -1, 2 రవాణా వాహనాల కదలికల వివరాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా మోనటరింగ్ చేస్తామన్నారు. అధికారులను అప్రమత్తం చేసి ఎటువంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రైతు పండించిన ప్రతీ గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. చిరుధాన్యాల సాగుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వీటి కొనుగోలును త్వరలో ప్రారంభిస్తామన్నారు. గోధుమపిండి పంపిణీ పైలట్ ప్రాజెక్ట్‌గా ఉత్తరాంధ్రలో ప్రారంభించామని, త్వరలోనే రాష్ట్రమంతటా ప్రారంభిస్తామని తెలిపారు. కందిపప్పు నాణ్యత లేదనే ప్రచారం అవాస్తవమన్నారు. ఈసమావేశంలో కమిషనర్, ఇఒ సెక్రటరీ హెచ్.అరుణ్ కుమార్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.వీరపాండియన్, డైరెక్టర్ ఎం.విజయ సునీత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పేరు మార్పు దుర్మార్గం : టిడిపి

ప్రజాశక్తి-యంత్రాంగం


అంబేద్కర్ విదేశీ విద్యాపథకం పేరుమార్చి జగనన్న విద్యాదీవెనగా మార్చటం దుర్మార్గపు చర్యగా పలువురు టిడిపి నాయకులు విమర్శించారు. పేరు మార్పు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలోని పలు ప్రాంతాల్లోని అంబేద్కర్ విగ్రహాల ఎదుట టిడిపి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. కలెక్టరేట్ (కృష్ణా) : మూడున్నర సంవత్సరాల తరువాత విదేశీ విద్య గుర్తుకొచ్చిందా జగన్ మోహన్ రెడ్డి అని మాజీ ఎంపి, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు విమర్శించారు.రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర పిలుపు మేరకు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ (బీసీ,ఎస్సీ, మైనార్టీ,మహిళ,అంగన్వాడీ) విభాగాల ఆధ్వర్యంలో బుధవారం విదేశీ విద్యకు బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు తీసివేసి జగనన్న విద్యా దీవెనగా మార్చినందుకు, మూడున్నర సంవత్సరాలుగా విదేశీ విద్యను ఆటకెక్కించి అర్థం పర్థం లేని నిబంధనలతో విదేశీ విద్యను నిర్వీర్యం చేసినందుకు నిరసనగా కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేసి, ధర్నా చౌక్ లో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన నిరసన తెలిపారు. అనంతరం డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేశారు. పామర్రు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు మాట్లాడారు. బీసీ సెల్ అధ్యక్షుడు పిన్నింటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదినారాయణ, తెలుగు మహిళ అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాజా, తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, రాష్ట్ర బీసీ విభాగ అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇలియాస్ భాష, సగర సాధికార కమిటీ కన్వీనర్ జంపన శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, జిల్లా గౌడ సాధికార కమిటీ కన్వీనర్ శివరాం ప్రసాద్, యాదవ సాధికార కమిటీ కన్వీనర్ నెరసు కాశి, ఎన్టీఆర్ జిల్లా గౌడ సాధికార కమిటీ కన్వీనర్ పామర్తి కిషోర్‌బాబు, మచిలీపట్నం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గోకుల శివ, చాగంటిపాటి కృష్ణ, కార్పొరేటర్లు దేవరపల్లి అనిత, సుధాకర్, సర్పంచులు కాగిత గోపాలరావు, ఒంపుగడల ఫ్రాన్సిస్, మహిళా నాయకులు మైనేని ఇందిరా కళ్యాణి, పామర్తి రాధిక, లంకిశెట్టి నీరజ, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవరపల్లి కోటి పాల్గొన్నారు. **గన్నవరం :** పేద విద్యార్థులకు విదేశీ విద్యను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి దూరం చేశారని టిడిపి రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వహణా కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు విమర్శించారు. బాపులపాడు డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణకు వినతిపత్రాన్ని అందజేశారు. గార్లపాటి రాజేశ్వరరావు, వడ్డిలి లక్ష్మి, గండేపూడి నితీష్, యార్లగడ్డ సత్యన్నారాయణ, పొట్లూరి ఫణీంద్ర, అక్కినేని రాఘవేంద్రరావు, అచ్చన వెంకటేశ్వరరావు, కంచనపల్లి రామారావు, ఎనికేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** విదేశీ విద్యా పథకాన్ని నిబంధనల పేరుతో కుదించటంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని టీడీపీ మండల అధ్యక్షులు డాక్టర్ ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి విమర్శించారు. మండల కేంద్రమైన ఉంగుటూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహశీల్దార్ వనజాక్షికి వినతిపత్రం అందజేశారు. పార్లమెంటరీ రైతు విభాగ కార్యదర్శి దూడ్ల కుమార్, వాణిజ్య విభాగ నాయకులు నూతక్కి బెనర్జీ, ముక్కపాడు యూనిట్ ఇన్‌ఛార్జి మాధు రమేష్, మధిరపాడు గ్రామపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి టి.దుర్గ, బండి రవి తదితరులు పాల్గొన్నారు. గన్నవరం మండల టిడిపి అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి తహశీల్దార్ కార్యాలయంలో డిటికి వినతిపత్రాన్ని అందజేశారు. టిడిపి గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వద్రానం హరిబాబునాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్, మండవ లక్ష్మి, మోదుగుమూడి సత్యనారాయణ, మండవ అన్వేష్, చీమలదండు రామకృష్ణ, బూసే నాగప్రసాద్, యలమంచిలి మోహన్ సాయి, జాస్తి తాతారావు, చిక్కవరపు నాగమణి, బూసే నాగసరిత, మల్లీశ్వరి, రాజేశ్వరి, కంభంపాటి బోస్, పాలగాని బాలకృష్ణ, బాబీ, జాస్తి మురళి, రఘు, శామ్యూల్ జాస్తి శేషు, కంచర్ల సూర్య, గండేపూడి నితీష్ తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ :** భవిష్యత్తు పట్ల విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు పరిపాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. బుధవారం మొవ్వ మండలంలోని కూచిపూడిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టిడిపి మండల అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, కూచిపుడి గ్రామపార్టీ అధ్యక్షుడు వీరంకి తులసీదాసు, యార్లగడ్డ శ్రీను, కాట్రగడ్డ శ్రీను, అయ్యంకి జయరాజు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్, బొల్లా వెంకటేశ్వరావు, భోగాది నాగేశ్వరరావు,రంగారావు ,కోనేరు అజయ్ పాల్గొన్నారు. **అవనిగడ్డ :** వైసిపి అధికారం చేపట్టాక కేవలం 213 మందికి మాత్రమే విదేశీ విద్య సహాయం అందించారంటూ తెలుగుదేశం పార్టీ ఎద్దేవా చేసింది. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడారు. టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు ఘంటసాల రాజమోహనరావు, బండే రాఘవ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, లుక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అవనిగడ్డలోని రెండో వార్డులో టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలను చెబుతూ టిడిపి నాయకులు కరపత్రాలు పంపిణీచేశారు. టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, లుక్కా శ్రీనివాసరావు, యలవర్తి చిన్నా, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక 32వ వార్డులో టిడిపి వార్డు నాయకులు సత్య ప్రసాద్, గొర్ల పాండు రంగారావు, సూర పనేని బాబిల ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలకు తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పడాల్రు సాంబయ్య, చల్లగుళ్ళ వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, మధుసూధనరావు, శౌంతి రామకృష్ణ,బుజ్జి, రెడ్డి అప్పారావు, నీరుడు సురేష్, కోలవెను గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మచిలీపట్నంలో


అవనిగడ్డలో


మొవ్వలో


ఉంగుటూరులో


గన్నవరంలో

వచ్చే ఎన్నికల్లో వైసిపిదే విజయం : సింహాద్రి

ప్రజాశక్తి-చల్లపల్లి

గత ఎన్నికల కంటే ఈసారి మరింత బలంగా ఉన్న వైసిపి వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధించడం ఖాయమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జోస్యం చెప్పారు. చల్లపల్లి మండలం యార్లగడ్డలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామ సర్పంచ్ యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు నూతనంగా నియమితులైన గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో వైసిపి ఎంతో పటిష్టవంతంగా ఉందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన జగన్మోహన్ రెడ్డి మళ్లీ ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. 175 కు 175 సీట్లు సాధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర పుటలో నిలిచిపోతుందన్నారు. ప్రజలు తప్పకుండా తమకు విజయం చేకూరుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కర్రా రవి, సొసైటీ చైర్మన్ యార్లగడ్డ సత్యాంజనేయ ప్రసాద్, లక్ష్మీపురం ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, పురిటిగడ్డ సర్పంచ్ మాతంగి రమ్య, ఏఎంసీ డైరెక్టర్లు మోతుకూరి ఏడుకొండలు, అబ్దుల్ అర్షద్, వైసీపీ నాయకులు బొందలపాటి లక్ష్మి, మాతంగి దుర్గారావు, కుందేటి కోటేశ్వరరావు, మోదుమూడి కుటుంబరావు, మేరుగు రమేష్, వెనిగళ్ల తారక జగదీష్, ఈఓఆర్డీ బూరేపల్లి అశోక్, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ ఎం.అరుణ కుమారి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ భోగాది జగత్, ఎస్ఐ సీహెచ్.చినబాబు, గ్రామ సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ యడ్ల జగదీష్, పంచాయతీ ఈఓ కొండవీటి చంద్ర హరీష్, వీఆర్వో కోటేశ్వరరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న దామిని నృత్య ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్)

హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్న ఎన్.దామిని నృత్య ప్రదర్శనలో ప్రతిభను కనబర్చింది.


దామినిని అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన నృత్య ప్రదర్శనలో పాల్గొని తన విశేష ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. 'శివనందిని అవార్డు-2023'ను అందుకుంది. నృత్యహంస బిరుదుతో సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాజేష్ అభినందించారు. రీజనల్ ఇన్‌ఛార్జి ఎస్.పార్థసారథి, హైస్కూల్ డీన్ చిట్టిబాబు, ప్రైమరీ ఇన్చార్జ్ అమంత, సి బ్యాచ్ ఇన్చార్జి మురళీకృష్ణ, ఎఒ రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు గారు, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని విద్యార్థిని అభినందించారు.

దళితుల సంక్షేమానికి తోడ్పాటు అందించాలి

ఎస్‌సి ఉద్యోగుల సంఘం నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఎస్‌సి ఉద్యోగులు దళితుల సంక్షేమానికి తోడ్పాటును అందించాలని ఎస్‌సి ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కర్రా సునీల్ కుమార్, మద్దాల కృష్ణకుమార్ కోరారు. ప్రతి ఎస్‌సి ఉద్యోగిని సంఘంలో చేర్చాలనే రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి ధర్మయ్య పిలుపుమేరకు బుధవారం సంఘ జిల్లా నాయకులు కలక్టరేట్ అవరణలోని పలు ప్రభుత్వశాఖల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ దళిత గ్రామాల్లో సంఘం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొసనం క్రాంతి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొంద్రు రాజు, కంచర్ల శ్రీనివాసరావు, మద్దాల వీరాస్వామి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించి 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం బుధవారం డి ఆర్ డి ఏ ఏరియా కార్యాలయంలో నిర్వహించారు. ప్రొసిడింగ్ అధికారిగా వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనారాయణ పాల్గొని ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీ డి.శ్రీలత, డీఈవో విజయలక్ష్మి, మండల పరిషత్ సూపరింటెండెంట్ హతావుల్లా, ఎస్ఆర్‌పి, సోషల్ ఆడిట్, ఎంపిటిసి కోఆప్షన్ సభ్యులు నజీర్ భాష, ఏపీవో రవికుమార్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎంపిపి సుమతీదేవి





మాట్లాడుతున్న ప్రముఖ రచయిత్రి ఓల్గా









ఉత్సాహంగా మహిళా ఫెస్ట్



- ప్రత్యేక ఆకర్షణగా 'మనసులో మాటలు'
- తమ ఆలోచనలను వ్యక్తీకరించిన విద్యార్థినులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మహిళల్లో సృజనాత్మకతను పెంపొందించి తెలుగు సంస్కృతిని నేటి తరం విద్యార్థినులకు తెలియజేయాలనే ఉద్దేశంతో తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో జరుగుతున్న మహిళా ఫెస్ట్‌కు విశేష స్పందన లభిస్తుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ ఫెస్ట్‌లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలిరోజు బుధవారం చిత్రలేఖనం, వ్యాసరచన, కళారచన, కవితా రచన, ఏకపాత్రాభినయం, జానపద గీతాలాపన, దేశభక్తి గీతాలు, శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం వంటి అంశాలలో పోటీలను నిర్వహించారు. వీటిల్లో సుమారుగా 700 మందికిపైగా పాల్గొన్నారు. వ్యాసరచన అంశంకు సంబంధించి అమెరికా అమ్మాయి, కథా రచనలో మహిళలు సమాన అవకాశాలు అనే అంశంపై నిర్వహించగా మహిళలు తమ అభిప్రాయాలను చక్కగా తెలియజేశారు. ఏకపాత్రాభినయంకు సంబంధించి ధనవంతుల ఇళ్లల్లో 'పనిమనిషి' పడే ఇబ్బందులను చూపించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. అలాగే జానపద, శాస్త్రీయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఏడాది ప్రత్యేకంగా నిర్వహించిన 'మనసులో మాట' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని మాట్లాడుతూ మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫోన్ చేయాల్సిన అవసరం లేదని డయల్ 100, దిశా మొబైల్ యాప్ ద్వారా, విజయవాడ ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. వైఎస్‌ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, బాలికలు, మానసిక ధైర్యానికి అవలంభించాల్సిన పద్ధతులను వివరించారు. సభకు అధ్యక్షత వహించిన ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు ఎం.కృష్ణకుమారి మాట్లాడుతూ మహిళలు, బాలికలు, ఎదుర్కొనే సమస్యలు ఇబ్బందులు చాలా భాగం బయటకు చెప్పుకోలేనివన్నారు. వారికి ధైర్య సాహసాలను ఇవ్వడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం వివిధ కళాశాలల విద్యార్థినులు తమ మనసులోని మాటలను భావాలను స్పష్టం చేశారు. వాటికి పరిష్కారాలు, ఎదుర్కొన్న విధానాన్ని కూడా వివరించారు. కృష్ణకుమారి సంధించిన ప్రశ్నలకు విద్యార్థినులు అప్పటికప్పుడు ఇచ్చిన సమాధానాలు అందరినీ అబ్బురపరిచాయి.

నేటి కార్యక్రమాలు...

బెస్ట్‌ఫ్రమ్ వేస్ట్, వెజిటబుల్ ఫ్రూట్ కార్వింగ్, వక్తృత్వం, లఘునాటిక, కోలాటం, పాశ్చాత్య నృత్యం, స్పాట్ స్కిట్ అంశాలపై పోటీలు, ప్రదర్శన జరగనున్నాయి. సాయంత్రం ఐదు గంటలకు ముగింపు సభలో విజేతలకు బహుమతులు అందించనున్నారు.

మహిళా సమస్యల గురించి తెలుస్తుంది

షఫీరున్నీసా, సింగ్‌నగర్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు గురించి తెలుసుకుంటున్నాం. మహిళా ఫెస్ట్‌లో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న వారు సమాజంలో జరుగుతున్న అంశాలను గురించి చక్కగా తెలియజేస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలు మాకు విజ్ఞానం.. వికాసంతో పాటు ప్రశ్నించేతత్వం కూడా పెంచుతున్నాయి. ముఖ్యంగా మహిళల్లో క్రియేటివిటీ కూడా పెరగడానికి దోహదపడుతుంది.



కార్యక్రమాలు బాగున్నాయి

కె.నాగమణి, ఇంజినీరింగ్ విద్యార్థిని

మహిళా ఫెస్ట్‌లో గత రెండు సార్లుగా పాల్గొంటున్నాను. ఎప్పటికప్పుడు కొత్త అంశాలతో చాలా చక్కటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పోటీల్లో పాల్గొనే వారు కూడా సమాజంలో మహిళపై జరుగుతున్న పలు అంశాలను తెలియజేసే విధంగా వాస్తవిక రూపంలో చక్కగా వివరిస్తున్నారు. నేను వ్యాస రచన పోటీల్లో పాల్గొంటున్నాను. ఇక్కడ జరుగుతున్న ప్రతి కార్యక్రమాలను చూస్తున్నాను.



సృజనాత్మకత పెరుగుతుంది

ఎం.వాసవి, విజయ ఇంజినీరింగ్ కళాశాల

మహిళా ఫెస్ట్ కార్యక్రమాలు మహిళల్లో సృజనాత్మకత పెంచేవిగా ఉంటున్నాయి. నేను వివిధ కళాశాలల్లో జరిగే కార్యక్రమాలకు హాజరవుతున్నాను. వాటితో పాటు సమానంగా చక్కటి కార్యక్రమాలు తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో మహిళా ఫెస్ట్‌లో నిర్వహిస్తున్నారు. నేను రెండు సార్లుగా వస్తున్నాను. వ్యాసరచన, డిబేట్ అంశాల్లో పాల్గొంటున్నాను. సమాజంలోని పలు అంశాలపై పోటీలను నిర్వహించడం బాగుంది.



ఫెస్ట్‌లో పాల్గొనడం ఆనందంగా ఉంది : కె. భానుశ్రీ వల్లి

మహిళా ఫెస్ట్‌కు మొదటిసారి వచ్చాను. ఫెస్ట్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో నచ్చాయి. ఆనందంతో పాటు ఉల్లాసం కలుగుతున్నాయి. ఇక నుండి నేను ప్రతి ఏటా జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఇటువంటి కార్యక్రమాలు మహిళలకు ముఖ్యంగా విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయి. అంతేకాకుండా భవిష్యత్తుకు ప్రణాళికలను నిర్దేశించుకునేందుకు చక్కని నాలెడ్జి వస్తుంది.



సంస్కృతీ సంప్రదాయాలు తెలుస్తున్నాయి

కె.నవ్య, ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల

ప్రస్తుత మోడరన్ కల్చర్, ఆధునిక పోకడతలో సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. అయితే మన సంప్రదాయలు గురించి నేటి తరం మరచిపోతున్నారు. మన సంస్కృతి, సంప్రదాయలు తెలియజేసే విధంగా మహిళా ఫెస్ట్‌లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంతో చక్కగా ఉన్నాయి. మరిచిపోతున్న మన సంస్కృతిని నేను తెలుసుకుంటున్నారు. పది మందికి కూడా తెలియజేసే విధంగా ఉన్నాయి.



ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

వి.శోభన సాయి, విద్యార్థిని

మహిళలు ముఖ్యంగా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా ఇక్కడే జరిగే కార్యక్రమాలు, వివిధ సదస్సులు, సమావేశాలు ఉన్నాయి. ఇక్కడ జరుగుతున్న అంశాలను పరిశీలిస్తే మనం వెనకబడి ఉన్నామని, భవిష్యత్తు తరాల్లో మహిళలు ముందుండాలంటే ఏ విధంగా ఉండాల్లో వివిధ కార్యక్రమాల ద్వారా చక్కగా చూపిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.





డాక్టర్ రాధికారెడ్డి



ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు కృష్ణకుమారి



డిసిపి విశాల్ గున్ని



